# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 27 జూలై, 2024 | పేజీలు : 06


## మున్సిపల్ కార్మికులకు గొడుగుల పంపిణీ



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనయుడు నాయిని విశాల్ రెడ్డి జయంతి సందర్భంగా వరంగల్ నగరపాలక సంస్థ కార్మికులకు సామాజిక కార్యకర్తలు కత్తుల అభిలాష్, కత్తుల కార్తీక్ ఆద్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. హన్మకొండ సుబేదారిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రముఖ సామాజిక వేత్త, పీసీసె నాయకులు ఈవి శ్రీనివాస్‌రావు,మున్సిపల్ కార్పోరేషన్ డీఈ సంతోష్ చేతుల మీదుగా పలువురు వరంగల్ నగరపాలక సంస్థ కార్మికులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈవి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల తడవకుండా ఉండడానికి జిడబ్ల్యూఎంసీ కార్మికులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శ్రీకాంత్, మేనక, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు రవి, ఓంప్రకాష్, జవాన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అలజడి




**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** మారుమూల ఏజెన్సీ అటవీ గ్రామీణ ప్రాంతాలు ఏటూరు నాగారం. సబ్ డివిజన్ పరిధిలో తెలంగాణ .చతిస్గడ్ సరిహద్దు ప్రాంతం కావడంతో జూలై 27నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని. రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో పిలుపునిస్తూ లేఖ విడుదలైన విషయం తెలిసిందే. ములుగు భద్రాది కొత్తగూడెం జిల్లా సరిహద్దు గుండాల మండలం దామర తోగు వద్ద జరిగిన ఎన్కౌంటర్ ను ఖండిస్తు మావోయిస్టు పార్టీ ఈనెల 29న ములుగు భూపాలపల్లి జిల్లాకు బందు పిలుపునివ్వడంతొ అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏఎస్పీ ఏటూర్ నాగారం శివమ్ ఉపాధ్యాయ సూచనల మేరకు. ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. తాజుద్దీన్ ల ఆధ్వర్యంలో ముందస్తుగా అప్రమత్తమైన పోలీసులు .ఏజెన్సీ సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు డేగ కన్ను తొ అడవులను జేల్లెడ పడుతూ, సిఆర్పిఎఫ్ గ్రేహౌండ్స్ బలగాలతొ దండకారణ్యంలో పోలీస్ బలగాల మోహరించి, మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీ అడవులను అష్టదిగ్బంధనం చేసిన పోలీసులు, నక్సలైట్లను ప్రతిఘటించేందుకు వీలుగా మావోయిస్టుల వారోత్సలపై నిఘాను ఏర్పాటు చేశారు. సరిహద్దు ప్రాంతాలలోని ఆయా గ్రామాలలో ఉన్న లాడ్జిలలో ముమ్మరంగా తనిఖీలు. చేపడుతున్నారు. రాజకీయ పార్టీల నేతలను ఆగస్టు 3 వరకు బయటకు వెళ్ళద్దంటూ హెచ్చరిస్తున్నారు. ఆర్టీసీ వారు కూడా రాత్రి వేళల్లో తిరిగే బస్సులను రద్దు చేయనున్నారు. మావోయిస్టుల వారోత్సవాలను అడ్డుకునేందుకు పోలీసులు శతవిధాల ప్రయత్నిస్తున్నారు.

# విద్యార్థుల అవస్థలెన్నో

## సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** ఏఐఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ ని సందర్శించారు. ఏఐఎస్ఎఫ్‌నాయకులువిద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ సమస్యల నిలయంతో కొట్టుమిట్టు ఆడుతున్నాయని, ఈ వర్షాకాలంలో ఇంకా చాలా ఇబ్బందులకు గురవుతారని, కిచెన్ షెడ్ లేకపోవడంతో పాఠశాల ఆవరణలో వర్షంలోనే వంటలు వండాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవట్లేదని, గత ప్రభుత్వంలో పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. అదే విధంగా ఆర్వో వాటర్ ప్యూరిఫైర్ రిపేర్ అయి సంవత్సరం గడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. దానిని రిపేర్ చేయించాలంటే 7080 వేల రూపాయల ఖర్చు అవుతుందని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తెలియజేశారు. పాఠశాల ఆవరణ మొత్తం పెద్ద పెద్ద ముళ్ల కంచెలతో నిండిపోయిందని అందులో నుండి విష పురుగులు వస్తాయని విద్యార్థులు నిత్యం భయంతో ఉంటున్నారని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్ఎల్ఏ గారు స్పందించి కిచెన్ షెడ్డు మంజూరు చేయాలని అన్నారు. మరియు ఆర్వో వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించి విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. స్కూల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్, పట్టణ కార్యదర్శి చేలువూరి వికాస్, నరేష్, కిరణ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జల ప్రళయం..
# నేటికి సంవత్సరం



**ప్రజాపక్షం/చిట్యాల :** గత వందల సంవత్సరాల నుండి మునుపు ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో,ముఖ్యంగ భూపాలపల్లి నియోజకవర్గంలో భారీ వర్షాల ప్రభావంతో ఉధృతమైన వరదల ప్రళయం వల్ల చెరువుల కట్టలు, బ్రిడ్జిలు, రోడ్లు ముక్కలు ముక్కలుగా గండ్లు పడి కొంతమంది ప్రాణ నష్టం..ఎన్నో మూగజీవాల జీవంతీసింది. గోదావరి పరివాహక ప్రాంతాలే కాకుండా కొన్ని గ్రామాల మధ్య జల దిగ్బం ధం చేసి రాకపోకలు నిలిచిపోయాయి. ఇండ్లలోకి వరద నీరు చేరి నిత్యవసర సరుకులు లేక ఆల్మట్టించారు. ఆ వరదల వల్ల ఎంతో మంది ప్రజలు రైతులు నష్టాల పాలయ్యారు. అది ఎప్పటికీ చరిత్రలో జల ప్రళయం రోజు ఆరోజు మరుపు రాని రోజుగా 27 జులై 2023 గత సంవత్సరం నుండి నేటికీ సంవత్సర కాలం అవుతుంది.

### సంతోషం వ్యక్తం చేస్తున్న చెరువులు

భూపాలపల్లి నియోజకవర్గంలో సంతోషం వ్యక్తం చేస్తున్న చెరువులు, గత సంవత్సరం జూలై నుండి నేటికి సరిగ్గ సంవత్సరం ఉధృతంగా పొంగి పొరులుతు మాయదారి జలాలు వచ్చి మరుమగ్గాల పనిచేసి ఎదపై తన్ని తను వంత గాయాల పాలు చేసి రైతన్నలకు దూరం చేసి అనాధలుగా మార్చాయి అబాధలను చూసి నేను చెరువు చెరువు గా లేను గాయాల గండ్లతో ఎండుతున్నాం అని బాధలో ఉన్న సమయంలో ఎక్కడి నుండి వచ్చాడో కానీ నాయకుడో, పాలకుడో పసిడి సేవకుడో చెంతకు వచ్చి చెయ్యందించి చేరదీశాడు. ఇప్పుడు వర్షపు తెల్లటి నీళ్లతో తనువును తాగి మేను పులకరించి పరవశించి పోతున్నాం. ఇప్పుడు రైతన్నతో దోస్తీ కట్టి పంట పొలాలలో నేలతల్లి శిఖలో పచ్చటి ప్రకృతి అందాలతో పంట పొలాలతో పురుడుపోసుకుని పరవశించిపోతాం.

# మన్యంలో పడకేసిన పారిశుధ్యం



**ప్రజాపక్షం/వాజేడుః** భారీ వర్షాలకు మండల కేంద్రంలోని శివాలయం గుడి ముందు వెళ్లే రహదారి పక్కన వర్షపు నీరు భారీగా నిలిచి చెరువు కుంటలా తలపిస్తుంది. డ్రైయినేజీలు లేకపోవడం వలన ఆ వరద నీరు ఎటు వెళ్ళడానికి వీలు లేకుండా ఉండడంతో భారీగా వరద నీరు చేరి వర్షపు నీరు నిలిచి చుట్టు ప్రక్కల ఇళ్లలోకి వరద వస్తుంది. రాత్రి వేళల్లో బయటకు రావాలంటే భయపడుతున్నామని అంటున్నారు. అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని శివాలయం గుడి ముందు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలతో జబ్బుల బారిన పడుతున్నామంటున్నారు. ఇళ్లలోకి విష పురుగులు పాములు, తేళ్లు వస్తున్నాయని,కాటు వేస్తాయోనని భయంతో బతుకుతున్నామని అంటున్నారు.

# రామప్ప ఆలయంలో వర్షపునీరు!



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ఇటీవల కురిసిన వర్షాలకు లీకేజి అవుతున్న నేపథ్యంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఇన్స్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, ఈవో బిల్లా శ్రీనివాస్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసి మాట్లాడుతూ రామప్ప దేవాలయం లీకేజీలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్, జూనియర్ అసిస్టెంట్ అవినాష్, తదితరులు ఉన్నారు.

## నేటి యువతకు ఆదర్శ ప్రకాష్



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః తన అమ్మ నాన్న తన చిన్న వయస్సులోనే మరణించిన ఎక్కడ తన ధైర్యాన్ని కోల్పోకుండా తను తన అన్న దైనంపల్లి ప్రవీణ్ సహకారంతో ఎంతో కష్టపడి చదివి 2023..24 సంవత్సరంలో వచ్చిన పోలీస్ రిక్రూట్‌మెంట్ ఫలితాల్లో 121 మార్కులతో ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన దైనంపల్లి ప్రకాష్ ఫైర్ సర్వీస్‌లో పోలీస్ ఉద్యోగం సాధించారు. శుక్రవారం ఫైర్ సర్వీస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పాసింగ్ ఔట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 480 మంది ఫైర్ సర్విసెస్ పోలీస్ ఉద్యోగులు పాల్గొనగా అందులో దైనంపల్లి ప్రకాష్ పాల్గొనడం జరిగింది. ప్రకాష్ ములుగు జిల్లా ఫైర్ సర్విసెస్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం రిపోర్టు చేయబోతున్నారు. ఈ సందర్భంగా ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించి ట్రైనింగ్ పూర్తి చేసుకొని తన స్వంత జిల్లా ములుగులో రిపోర్ట్ చేయబోతున్న సందర్భంగా ప్రకాష్ కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ

ప్రజాపక్షం/తొర్రూరు : టిఎస్ యుటిఎఫ్ తొర్రూరు మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు మురళి క్రిష్ణ తెలిపారు. శుక్రవారం తొర్రూరు మండల మహాసభ స్థానిక యుటిఎఫ్ భవనంలో నిర్వహించగా ఈసమావేశానికి మండల అధ్యక్షులు కె. బిక్షపతి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో, ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించేందుకు తోడ్పడే ఏకైక సంఘం టిఎస్ యుటిఎఫ్ సంఘం అని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటిని ఎన్నిక చేశారు. మండల నూతన అధ్యక్షులుగా కొండ నాగమల్లయ్య, ఉపాధ్యక్షులుగా మల్లయ్య, చైతన్య, కోశాధికారిగా పి. యాకేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి రఫి, కార్యదర్శులుగా జి. వనజ, శంకర్, రాయలు, శైలజ, పర్వీన్ బేగం, తదితరులు ఎన్నిక చేశారు. యాకూబ్, రంజిత్ కుమార్, బంధు యాకయ్య, సీనియర్ నాయకులు

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి



ప్రజాపక్షం/హసన్‌పర్తి: భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని వాటిని ఆచరించి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సుజాత విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాంతారాం కర్ణ అన్నారు. హసన్‌పర్తిలోని సుజాత విద్యానికేతన్‌లో ఆషాడం మెహందీ ఉత్సవం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు గోరింటాకు అరచేతులకు పెట్టుకొని అలంకరణ చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ శాంతారాం కర్ణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు చాలా గొప్పవని వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉందన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఇది ఆయుర్వేద మొక్క అని ఆషాడ మాసంలో వర్షాల వల్ల గాలిలో, నీటిలో తేమ శాతం అధికంగా ఉండి అనేక సూక్ష్మ క్రిములు వాతావరణంలో ఏర్పడి చేతులు, పాదాల ద్వారా శరీరంలోకి ప్రవేశపెట్టి అనేక వ్యాధులను కలుగచేస్తాయన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల మన చర్మానికి రక్షణ కవచంగా ఏర్పడి వ్యాధులు రాకుండా నిరోధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ సుబ్బారావుకు పలువురి నివాళులు

ప్రజాపక్షం/సంగెం: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ ఛైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ఇటీవల మృతిచెందారు. కాగా వారి స్వగ్రామం గుంటూరుపల్లి గ్రామంలో శుక్రవారం దశదిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీస పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, మాజీ రైతు విమోచన సమితి ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ కుడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ వికలాంగుల కార్పోరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డిలు హాజరై నివాళులర్పించారు. వీరి వెంట మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, సంపత్‌రావు, స్థానిక కార్యకర్తలు నాయకులుపాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



ప్రజాపక్షం/ కమలాపూర్ః ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పా టు పరిసరాల పరిశుభ్రతను పాటిం చే విధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు సూచించారు. ఎంపిడివో గుండె బాబు డ్రైడే సందర్భంగా దేశరాజుపల్లి, శంభునిపల్లి, కానిపర్తి గ్రామపంచాయతీలలో ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే విధంగా నిర్వహిస్తున్నారని పరిశీలించారు. గ్రామంలో ప్రతి శుక్రవారం రోజు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బందితో గ్రామంలోని ప్రతి ఇంటికి డ్రై డే పై అవగాహన కలిగించాలని అన్నారు. ప్రతి ఇంటి యందు వారి ఇంటి పరిసరాల్లో ఏ వస్తువులో కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి చుట్టూ పరిశుభ్రం చేసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలందరికిఅవగాహనకల్పించాలని కోరారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉద్యమబాట పట్టడం అభినందనీయం



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః అనేక పోరాటాలు, అనేక మంది బలిదానాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పనిదినాలను ఈ రోజు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న పాలకుల మూలాన 12 గంటలకు ఇప్పుడేమో ఏకంగా 14 గంటలకు పొడిగించడానికి ఒప్పందాలు బట్టబయలు కావడం వలన ఏ రంగంలో పనిచేసే కార్మికులకైన తీరని అన్యాయం అని ఏఐటియూసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఒక ప్రకటనలో అన్నారు. అందుకే ఎవరికి అన్యాయం జరిగితే నాకేంటి అనుకోకుండా ఎవరికి అన్యాయం జరిగినా అందరూ ఐక్యమై సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని అలా జరిగితే అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఒప్పటికే శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. ప్రతి కార్మికుని పక్షాన పోరాడడానికి ఏఐటియూసి ఎల్లవేళలా సిద్దంగా ఉంటుందన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



ప్రజాపక్షం/ నర్సంపేట : 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో భారతదేశం ఘన విజయాన్ని సాధించిందని, దీన్ని పురస్కరించుకోని ప్రతి సంవత్సరం నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో కార్గిల్ విజయ దివస్‌ను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ రెడ్డి తెలిపారు. బాలాజీ టెక్నో స్కూల్‌లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వీర జవానుల గొప్పదనాన్ని ఎన్‌సిసి విద్యార్థులు నాటిక రూపంలో ఆకట్టుకున్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశానికి సేవ చేయాలని సందేశం ఇచ్చారు. ఎన్‌సిసి విద్యార్థుల రూపంలో దేశ సేవ చేయడానికి లభించిన అవకాశాన్ని గొప్ప అవకాశంగా బావించాలని విద్యార్థులకు సూచించారు. బాలాజీ టెక్నో స్కూల్‌లో ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండిరియాజోద్దిన్,టీచర్లు,విద్యార్థులున్నారు.

## నిత్యావసర వస్తువులు అందజేత



ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని మైలారం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గంట వెంకన్న ఇటీవల అనారోగ్యం మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 75 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిన కుమార్, ప్రశాంత్, ఎన్‌విస్‌యుపిఎస్‌సి లీడర్ సుధాకర్, బోయిని దేవేందర్, కుమార్, కోలా సంపత్, బోయిని సుధాకర్, బాధ రవి, ఈర్ల యాకాంబరం, బోయిని కొమురయ్య, కుక్కల రాకేష్ పిప్పల శ్రీకాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పెషల్ గ్రీవెన్స్

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : వరంగల్ జిల్లాలోని దివ్యాంగులకు, వయోవృద్ధులకు కోసం స్పెషల్ గ్రీవెన్స్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు ప్రతినెల నాల్గొవ శనివారం నిర్వహించడం జరుగుతుందని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా అధికారి హైమావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27న ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగులు, వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి

ప్రజాపక్షం/చిట్యాల: వర్షాకాలం వచ్చిందంటే చాలు చిట్యాల మండల కేంద్రంలో రోడ్లకిరువైపులా నీరు నిలువ ఉండడం వలన వ్యాపారస్తులకు ఇబ్బందికరంగా మారిందని వెంటనే సైడ్ డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రాజేందర్ మాట్లాడుతు అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డుకు ఇరు ప్రక్కల సైడ్ డ్రైనేజీ లేక వర్షం పడితే చాలు రోడ్లపైనే నీటి నిల్వతో వ్యాపారస్తులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతుందని,పలు రకాల వ్యాపారస్తులకు దోమలు, ఈగలు వాలి దుర్వాసన వస్తుందన్నారు. దీంతో డెంగు మలేరియా లాంటి వ్యాధులు వచ్చే ప్రమాద ఉందన్నారు. వర్షపు నీరు రోడ్లకు ఇరువైపులా నిలవడం మూలంగా వ్యాపారస్తులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చోరువ తీసుకొని వెంటనే రోడ్డు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాపక్షం/మహాదేవపూర్;విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్‌సుస్మిత అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వైద పరీక్షలు నిర్వహిచి మందులు పంపిణీ చేసారు.అనంతరం పాఠవాల పరిసరాలను పరిశీలిచి తగు జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు.అనంతరం వార్షకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహనకల్పిస్తూ పరిసరాలుపరిశుభ్రంగా లేకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది మలేరియా,డెంగ్యూ,చికెన్‌గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అలాగే కలుషితమైన నీరు త్రాగడంతో విరోచనాలు,వాంతులు అయ్యో అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వర్షాకాలంలో నీటిని కాచి చల్లార్చి త్రాగాలని అన్నారు.వైద్య సిబ్బంది ఎన్ నీరజ,హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య, ఏఎన్ఎం హేమలత,వెంకటమ్మ, ఆశాలు శైలజ,మాధవి, రుద్ర, ప్రేమలత, మల్లేశ్వరి, ఉపాధ్యాయులు,విద్యార్థినులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ : మండలంలోని కంటాయపాలెం గ్రామానికి చెందిన బండి దేవేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని తొర్రూరు జెడ్పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్ పరామర్శించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ దేవేందర్ మృతి కుటుంబానికి తీరనిలోటని, కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తానన్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు, మైబెల్లి, పేరబోయిన ప్రభాకర్ పాల్గొన్నారు.

## మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు

**ప్రజాపక్షం/కొడిపల్లి:** కొడిపల్లి గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు మిగిలిన సీట్లకు ఎస్టీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు. ఆసక్తిగల ఎస్టీ బాలికలు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. కొడిపల్లి మండలానికి చెందిన విద్యార్థినులు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీట్లు మిగిలిన పక్షంలో ఇతర మండలాల వారికి అవకాశం ఇస్తామన్నారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులు ఐదు సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఆధార్ కార్డ్, జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటురెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని దరఖాస్తు సమర్పించాలన్నారు. కొడిపల్లి మిని గురుకులంలో ఒకటవ తరగతిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మినీ గురుకులాల్లో సీబీఎస్ఈ లో విద్యాబోధన ఉంటుందని చెప్పారు.

## గణపురం తహసీల్దార్ మురళీధర్‌రావు బదిలీ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం తహసీల్దార్ గా పనిచేస్తున్న మురళీధర్ రావు శుక్రవారం బదిలీ అయ్యారు. దాదాపు సంవత్సరం కాలం పాటు పనిచేశాడు.ఆయన స్థానంలో రేగొండ తహసిల్దార్ గా పని చేస్తున్న సత్యనారాయణ స్వామిని గణపురం తహసిల్దార్‌గా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నియమించారు. మురళీధర్ రావును కలెక్టరేట్ కు బదిలీ చేశారు.

## వర్షంలో వంట కష్టాలు

**ప్రజాపక్షం/గణపురం:** వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రభుత్వ పాఠశాలల్లోని వంట మనుషులకు వంట కష్టాలు తప్పడం లేదు. వర్షం వస్తే చాలు వంట మనుషులు వానలో తడుచుకుంటూ వంట చేయాల్సిందే. పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజనం కొరకు వంట తయారు చేయడానికి మధ్యాహ్న భోజన వంట కార్మికులు నానా ఇబ్బందు లు పడుతున్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు వరలక్ష్మి మాట్లాడుతూ వంట చేసుకోవడానికి షెడ్లు వేశారు కానీ చుట్టుపక్కల ఎలాంటి భద్రత ఏర్పాటు చేయలేదు. తద్వారా వర్షం వస్తే నలువైపుల నుండి వర్షం నీరు వంట పొయ్యిలోకి చేరడం ద్వారా పొయ్యిలు సరిగా మండక వంట చేయడం ఇబ్బందిగా మారింది. వానలోనే తడుచుకుంటూ పాఠశాల విద్యార్థులకు వంట చేయాల్సి వస్తుంది. తద్వారా వానలో తడవడం ద్వారా అనారోగ్యం పాలవుతున్నామని, ప్రభు త్వం తమ బాధలను అర్థం చేసుకుని తమ బాధలు తీర్చాలని వారు కోరారు.

# అక్రమ భవన అనుమతి రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** పెండ్యాల యాదగిరి అక్రమ భవన అనుమతిని రద్దు చేయాలనిమహజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, దళిత ప్రయాసంఘాల జేఏసీ కోకన్వీనర్ దళిత రత్న తడుగుల విజయ్, మహజన సోషలిస్టు పార్టీ నియోజక వర్గ కోకన్వీనర్, డిహెచ్‌పిఎస్ జాతీయఅధ్యక్షుడు అంద రవిలు డిమాండ్ చేశారు. నర్సంపేట మున్సిపాలిటి ఎదుట నిరసన ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడినవినతిపత్రాన్ని మున్సిపాలిటి అధికారులకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 121 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిగా 2011లో గుర్తించి అప్పటి జాయింట్ కలెక్టర్ వాకటి కరుణ ఆదేశాల మేరకు హద్దులను నిర్ధారించి హద్దురాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2011లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగిందని, తర్వాత రెవెన్యూ, పోలీసు సిబ్బంది కలిసి గుడిసెలపై దాడులు చేసి గుడిసెలను ఖాళీ చేయించడం జరిగింది. దళిత మాదిగ గుడిసవాసులపై 25మందిపై కేసులు సైతం నమోదు చేశారు. అప్పటి ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి 121 సర్వేనెంబర్‌లో అంబేద్కర్ భవనం నిర్మించేందుకు కోటి రూపాయలు కేటాయించడం, టెండర్ కోసం లక్ష రూపాయలు వేయడం జరిగిందన్నారు. 121 సర్వేనెంబర్‌లో సమస్య మాత్రం ఎక్కడ వేసి గొంగలి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. దానికి భిన్నంగా ఇటీవల 121 సర్వేనెంబర్‌లో భూమిని 129 సర్వేనెంబర్‌గా మున్సిపాలిటి కమిషనర్ నుండి భవన నిర్మాణానికి అనుమతులు పొందడం జరిగిందని, తక్షణమే ఆ అనుమతులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. త్వరలో నర్సంపేట ఎంఎల్ఎ దొంతిమాధవరెడ్డికి దళిత ప్రయాసంగాల ప్రతినిధి బృంధం త్వరలో కలిసి 121 భూమిపై నివేదిక అందిస్తామని తెలిపారు. నాయకులు మంద ప్రకాశ్, బోయిని నారాయణ, శ్రీకాంత్, దామర సుధాకర్, ఇమ్మడి లల్లి, చింతం సిద్దు, అరణ్, రవి కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాల బలోపేతానికి కృషి




**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** వెంకటాపురం మండల కేంద్రంలో పంచాయతీ పరిధిలో గల గ్రామంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయలను ప్రజలలో బలోపేతం చేయడంపై అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కె చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గ్రామాల్లో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగైపోతున్నాయన్నారు. గ్రామాల్లో గిరిజన పండగలు సాంప్రదాయకంగా జరగడం లేదని, గ్రామాల్లో ఉన్న పెద్దలు ఆచార అలవాట్లు ఇప్పుడు ఉన్న పిల్లలకు తెలియజేయాలని, మన సంస్కృతి సాంప్రదాయాలు మనమే కాపాడుకోవాలని ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, యానిమేటర్స్ ఇందిరా ఉషారాణి, పద్మ, ప్రశాంత్, నరేష్, 70 మంది పాల్గొన్నారు.

# జాతీయ మహానంది పురస్కారానికి ఎంపిక



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జాతీయ మహానంది పురస్కారానికి రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమి విద్యార్థులు ఎంపిక అయినట్లు రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమి డాన్స్ మాస్టర్ టి నాని తెలిపారు. రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమి డాన్స్ మాస్టర్ టి నాని మాట్లాడుతూ, ఈనెల 28 వ తేదీన విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి సంస్థ వారు పలు ఆధ్యాత్మిక సేవా రంగాలలో రాష్ట్ర కళా ఉత్సవాలలో పలు నృత్యప్రదర్శనలుచేసేందుకుగుర్తించి నృత్య విద్యార్థులు అయినటువంటి, త్రిపుర, స్ఫూర్తియ, అద్విక, హర్షిని, మేఘన, శ్రీ హర్షిని, నిహీరా, దేవర్శిని, భవ్య శ్రీ, ఆధ్యా, వినీషా, భవిష్యత రియాన్సి, ఆరోహిలకు జాతీయ మహ నంది అవార్డు పురస్కారాన్ని త్యాగ రాజ గాన సభ, చిక్కడపల్లి, హైదరాబాదు నందు, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకుంటారని పేర్కొన్నారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ లో గత 8 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను నృత్య కళాకారులుగా తీర్చి దిద్దుతున్న డాన్స్ మాస్టర్ శ్రీ నాని, వారి విద్యార్థులకు మహ మంది పురస్కారం రావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

# నర్సారెడ్డిపై దుష్ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు

**ప్రజాపక్షం/గజ్వేల్:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు తప్పవని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలతో కలిసి వారు ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంపూర్ణ మద్దతుతో సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు వివిధ పదవులు చేపట్టిన నర్సారెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపించాలని, లేనిపక్షంలో వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. దాదాపు 200 ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబం నుండి వచ్చిన నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి వివిధ హోదాలలో పనిచేస్తూ అన్ని వర్గాల మెప్పు పొందగా, ప్రస్తుతం పట్టుమని పది ఎకరాలు లేని ఆయనపై అవినీతి ఆరోపణలు చేయడం తగదని నిలదీశారు. కాగా జీర్ణించుకోలేని కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తుండగా, పద్ధతి మార్చుకొని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయాల్లో సర్వం కోల్పోయిన నర్సారెడ్డి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు తో ఒప్పందం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలు నిరూపించాలని, అయితే వారితో ఒప్పందం చేసుకుంటే గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు భారీ మెజారిటీ ఎలా వస్తుందని నిలదీశారు. కాగా నర్సారెడ్డి ఎదుగుదలను ఓర్చుకోలేని కొంతమంది వ్యతిరేక ప్రచారం చేస్తుండగా, వారి గుట్టును త్వరలోనే బయటపెడతామని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పని చేస్తూ వ్యవసాయం, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. కేంద్రం రాష్ట్రానికి నయా పైసా ఇవ్వకపోగా, తిరిగి బిజెపి నేతలు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొన గారి రాజు, రాములు గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, సమీర్, సర్దార్ ఖాన్, జహీర్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ రెడ్డి, మోహన్, రాజశేఖర్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు

**ప్రజాపక్షం/టేకుమట్ల :** నూతన చిట్యాల మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,వైస్ చైర్మన్ ఎండి రఫీ,డైరెక్టర్లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొటగిరి సతీష గౌడ్ ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మండల అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారిని తప్పకుండా గుర్తిస్తుందని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో గండ్ర సత్యనారాయణరావు,ఎంపి ఎన్నికల్లో కడియం కావ్యను గెలుపు కోసం ప్రజలను చైతన్య పరుస్తూ ఓటు బ్యాంక్ పెంచడంలో ప్రముఖ పాత్ర పోషించిన వారిని గుర్తించి మార్కెట్ కమీటిలో పదవులు ఇచ్చి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధిష్ఠానంకు కాంగ్రెస్ పార్టీకి న్యాయం చేశారన్నారు.భవిష్యత్‌లో కూడా కష్టపడిన కాంగ్రెస్ నాయకులకు మంచి అవకాశాలు ఎమ్మెల్యే సత్తన్న కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్,జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ డైరెక్టర్లు నల్లబెల్లి విజేందర్,లింగంపెల్లి కిరణ్‌రావు,కనుమరుగుల సంపత్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురమలను విస్మరించిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించిందని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జి ఎంపిఎస్) మహబాదు జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని విమర్శించారు. అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గొల్ల కురుమలకు నయాపైసా కేటాయించలేదని, ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో రెండవ విడత గొర్రెల పంపిణీ చేపడుతామని చెప్పి ఇప్పుడు గొల్ల కురుమలను మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన బడ్జెట్ కేటాయింపుల సవరణలు చేసి గొల్ల కురుమల సంక్షేమానికి, పశు సంవర్ధక శాఖకు సరిపడా నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## శని త్రయోదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఆలయ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని త్వరలో జరగనున్న శని త్రయోదశి మహోత్సవాలు, శ్రీ వినాయక చవితి నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం వద్ద నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆగస్టు 17వ తేదీ, 31వ తేదీలలో జరగనున్న శని త్రయోదశి మహోత్సవాలు, సెప్టెంబర్ 7న ప్రారంభం కానున్న శ్రీ వినాయక చవితి నవరాత్రుల విజయవంతానికి కమిటీ సభ్యులు ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే శ్రీ వసంత పంచమి, శ్రీ చంద్రమౌళీశ్వర ప్రతిష్ఠ మహోత్సవం తదితర పర్వదినాలను కమిటీ సభ్యులు సహకారంతో విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి నెల నిర్వహించే శ్రవణ నక్షత్ర మహోత్సవం, కృతిక నక్షత్ర మహోత్సవాల విజయవంతానికి కమిటీ సభ్యులు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ఉందని, ప్రతి ఉత్సవానికి సహకరిస్తున్న డాక్టర్ రాజేశ్వరరావును సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతే కాకుండా ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు, ప్రతినిత్యం వచ్చే భక్తులకు ఆలయాల దివ్యదర్శనం, సౌకర్యాలు, కల్పించాల్సిన సదుపాయాలు, వేద పాఠశాల నిర్వహణ, నిత్యాన్నదానం, ఆలయాల నిర్వహణ తదితర అంశాలపై ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ పలు సూచనలు చేశారు. కాగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులు, దాతలు, ప్రతి ఒక్కరిపై అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఉంటాయని ఆయన వివరించారు.

## గణపురం ఎస్‌హెచ్‌ఓగా రేఖ అశోక్

**ప్రజాపక్షం/గణపురం:** భూపాలపల్లి జిల్లా గణపురం మండలం నూతన ఎస్ఐగా రేఖ అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతం లో ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ సాంబమూర్తి భూపాలపల్లి సిసియస్ కి బదిలీపై వెళ్లారు. ములుగు వీఆర్ లో ఉన్న అశోక్ ను అధికారులు ఇక్కడికి బదిలీపై నియమించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తానని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు నెలకొన్న ప్రజలు నేరుగా సంప్రదించాలని సూచించారు. అమ్మిన, కొన్న చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నెల రోజుల వ్యవధిలో రెండు చోరీలు

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధిః** కంది మండల కేంద్రంలో నెల రోజుల వ్యవదిలోనే రెండు చోరీలు జరిగాయి. అంతకు ముందు కూడా తాళం వేసిన ఇంట్లో ఒక చోరీ జరిగింది. తాజాగా ఈ నెల 25వ తేదీ తెల్లవారుజామున పాత కందిలో సాంద్ర కుమార్ అనే యువకునికి చెందిన ఆర్ 15 బైకును ఇంటి ముందు పార్కు చేసి ఉండగా దొంగలు బైకును ఇంటి ముందు పార్కు చేసి ఉండగా దొంగలు ఎత్తుకెళ్లారు బైక్‌ను చోరీ చేస్తున్న దృశ్యాలు పక్కను ఉన్న ఇంట్లో నీ సీసీ పుటేజ్ లో రికార్డు అయ్యాయి. అలాగే ఇదే నెల 10వ తేదిన రాములు అనే వ్యక్తి ఇంట్లో తాళం వేసి ఉండ టంతో దొంగలు పడి 30 తులాల వెండి, ఆర తులం బంగారం ను దోచుకెళ్లారు అదే పక్కింట్లో కొద్ది రోజుల క్రితం ఇలాగే దొంగలు పడి కొంత నగదు డబ్బును ఎత్తుకెళ్లారు. నెల రోజుల వ్యవధి లోనే వరుస చోరీలు జరుగుతుండడంతో స్థాని కులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కంది గ్రామంలో గతంలో పోలీసుల పంచాయతీ పాలక వర్గ సహాయంతో 34 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. అందులో ప్రస్తుతం చాలా వరకు సీసీ కెమరాలు పనిచేయడం లేదు .వెంటనే పోలీ సులు స్పందించి అన్ని సీసీ కెమెరాలు పనిచేస్లే చూసి చోరీలు జరగకుండా తగు చర్యలు తీసుకో వాలని స్తానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక నియోజకవర్గ పరి ధిలోని తొగుట మండలంలో శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండల పరిధిలోని వర్ధరాజ్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగాల తిరుపతిరెడ్డి ఆకాల మృతి చెందాడు. ఈ మేరకు దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చరు. అదే గ్రామానికి చెందిన రాజవ్వ, కె.లాస్య, బి.రవిలకు మంజూరైన సీఎం రిలిఫ్ పండ్ చెక్కులను అందజేశారు. అనంతరం గోవర్ధన గిరికి చెందిన లింగంను ఎమ్మెల్యే పరామ ర్శించారు. సొసైటీ చైర్మన్ హరికష్ణారెడ్డి, మాజీ ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, వేల్పుల స్వామి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, బైరయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ప్రజాపక్షం/దుబ్బాక:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర ంగా పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన దుబ్బాక పోలీస్ సేష్టన్ పరిధిలోని జరి గింది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట రూరల్ మండలం రావురూ కుల గ్రామానికి చెందిన బట్టు కనకయ్య గురు వారం పని నిమిత్తం దుబ్బాకకు తన ద్విచక్ర వాహ నంపై వెళ్లాడు. పని ముగించుకొని వెళ్తున్న క్రమం లో అప్పనపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. తలకుగాయాలైన్నాయి. 108లో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికి త్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**మండలంలోని దేవులపల్లి గ్రామ ంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో అదనపు కలె క్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో పరిశుభ్రత కార్యక్రమాలపై వివరాలను తెలు సుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఈ ప్రతీ శుక్రవారం డ్రై డే ను పాటించాలని, గుంతల లో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలే రియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగి లిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొల గించాలన్నారు.వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్ర పరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. వ్యక్తిగత పరిస రాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** వ్యవసాయ రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రైతులకు గిట్టు బాటు ధర పంటలకు సాగుకు అవసరమైన నాణ్య మైన ఎరువులు ,మందులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇంఫ్రా స్ట్రాక్చర్ కార్పోరేషన్ చైర్మేన్ తూర్పు నిర్మళరెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాపూర్ లోని వెంకటేశ్వర పంక్షన్ హాలులో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మేన్ రాంచందర్ రాథోడ్ ,వైస్ చైర్మెన్ అశోక్‌రెడ్డి డైరెక్టర్‌లతో మార్కెటింగి శాఖ డిఎం ఓ ఛాయదేవి ప్రమాణ స్వీకారం చేయిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన నిర్మళరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు కుటుంబం ఆర్థి కంగా అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల ఋణ మాఫీ చేశారన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు దర కల్పించి అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఆత్మ కమిటీ చైర్మేన్ వై.ప్రభు, మాజీ ఎంపిపి అంజనేయులు ,టిపిసీసీ కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, మన్సిపల్ చైర్మేన్ బొంగుల విజయలక్ష్మి, మాజీ ఎంపిటీసీల ఫోరం మండల అద్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ నర్సింహ్మారెడ్డి సోసైటీ చైర్మన్ ఎల్ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మేన్‌కుమార్, వైస్ చైర్మేన్ కంది కృష్ణ కాంగ్రెస్ నాయకులు జార్జీ , బుచ్చిరాంలు గడీల రాంరెడ్డి నర్సింలు మల్ రెడ్డి గోపాల్‌రెడ్డి కూణ సంతోష్, డైరెక్టర్‌లు బుచ్చిలింగం రాధాకిషన్ పాల్గొన్నారు.

# శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/సదాశివపేటః** శాఖహా రంతోనే సంపూర్ణ ఆరోగ్యమని పిఎం సీ సీనియర్ పిరమిడ్ మాస్టర్ దామో దర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సదా శివపేట పట్టణంలోని ఐఈపిఎంసీ ఉచిత ధ్యాన శిక్షణ కేంద్రం ఆద్వ ర్యంలో సమావేశాన్ని కి ముఖ్య అతి థులుగా ఆయన మాట్లాడారు. ప్రస్తు త తరుణంలో మనము తినే తిండి పీల్చేగాలి కలుషితమై ఉన్నదని మంచి ఆరోగ్యం కోసం శ్యాస మీద ధ్యాస ధ్యానం చేయాలని బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో ఈ నెల 28 ఆదివారం నాడు సంగా రెడ్డిలో నిర్వహించే శాఖహార ర్యాలీ



9.30 నిముషాలకు కింది బజారు హనుమాన్ మందిరం నుండి ప్రారం భమై మహబూబ్‌సాగర్,ఓల్డ్ బస్టాం డ్ మీదుగా న్యూ బస్టాండ్ బైపాస్ నుండి హైదరాబాద్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు. మద్యాహ్నం 12.30 కి 1.30నుండి ద్యాన ప్రసాదం 2 గంటలనుండిసాయంత్రం ధ్యా నము పత్రీజీ ఏ వి సందేశం ముఖ్య అతిథులుగ సందే శాలు నిర్వహిం చడంజరుగుతుంద న్నారు. ఆహిం స యుత భూమాతను ఆవిష్కరిద్దాం మానవాళి రక్షణ కొరకై నిర్వహించే ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా లోని శాఖాహారులు పాల్గొని కార్యక్ర మాన్నిజయప్రదం చేయాలని పిలు పునిచ్చారు.బోదన్‌మాస్టర్, సాయి లు మేడం రాజలక్ష్మి , సదాశివపేట పిరమిడ్ మాస్టర్ కృష్ణ, సత్యనారా యణగౌడ్,సంగమేశ్వర్ ఉన్నారు.

## డిజెఎఫ్, జెపిఎఫ్ రాష్ట్ర కన్వీనర్‌గా సింగరయ్య

**ప్రజాపక్షం/కొహెడః** డిజేఎఫ్, జెపిఎఫ్ రాష్ట్ర కన్వీన ర్‌గా చింతకింది సింగరయ్యను ఎన్నుకోవడం జరిగింద న్నారు.ఇటీవల రాష్ట్రంలో జర్నలిస్టులు చేపట్టిన పాద యాత్రలో జర్నలిస్టుల సమస్యలపై హనుమకొండ కలెక్ట ర్‌కు వినతిపత్రం అందజేశారు.తదనంతరం హనుమ కొండలో డిజేఫ్ రాష్ట్ర కమిటీలోకి సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా చింతకింది సింగరయ్య మాట్లాడుతూ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరే షన్, జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ వింగ్‌గా తనను నమ్మ కంతో ఎన్నుకున్నందుకు డీజేఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, విశ్వ నాథ్, మోటపలుకుల వెంక ట్‌లకు ధన్యవాదాలు తెలిపి, తన వంతుగా రాష్ట్రంలో పని చేస్తున్న రాష్ట్ర వర్కింగ్ జర్నలి స్టుల కోసం అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా జర్నలి స్టులందరికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు జర్నలిస్టులపై అక్రమ కేసులు విద్యాహక్కు చట్టం ప్రకారం జర్నలిస్టు పిల్లల కోసం ఉచిత విద్య కోసం, తదితర వాటిపైన ముందుండి పోరాడి జర్నలిస్టుల సమస్యల కోసం యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.



## ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిన మోడీ

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతి రేక బడ్జెట్ అని రె రీవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరం గల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్ని కల్లో బిజెపి గుణపాఠం నేర్చుకోకుండా ప్రజావ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టడమే కాదు ఇది కార్పొరేటు సంస్థల ఉపయోగపడే బడ్జెట్ తప్ప దేశ ప్రజలకు ఉపయోగప డని కార్పొరేట్ సంస్థల బడ్జెట్ గా ఉందని అన్నారు. నిర్మల 48 లక్షల, 21 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచ రణలో నేతి బీరకాయలో నేతి చందనమేనని ఈ బడ్జెట్ వల్ల దేశంలోని రైతులకు కూలీలకు కార్మికులకు ఎలా ంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం గతంలో తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను నేటికీ రద్దు చేయకుండా మద్దతు ధర చట్టాన్ని తీసుకురాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న రేషన్ బియ్యాన్ని ఉచితంగా అమలు చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. వ్యవసాయ రంగానికి 10 శాతం బడ్జెట్ కేటాయించక పోవడం వ్యవసాయ ఉపరకరణాల పై రైతులు వాడే వస్తువులపై జివస్టి ని ఎత్తివేస్తామని మోడీ ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు. ప్రజా వ్యతిరేక ఉద్యమాలలో కీలకంగా ఉండే ఉద్యమకారులను సంస్థలను ఉద్యమకారులను అణిచివేయడానికి పాత చట్టాలను రద్దుచేసి కొత్త చట్టా లను మోడీ ప్రభుత్వం తీసుకురావడం ఇది ప్రజాస్వా మ్యానికి ప్రమాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రీధర్ హర్షం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి నిల్వగుంతలు తప్పనిసరి

**ప్రజాపక్షం/టేక్మాల్ :** కరువు నివారణకు, భూగర్భ జలాలు పెం చేందుకు రైతులు తమ పొలాల వద్ద నీటి నిల్వ గుంతలు ఉపాధి హామీ పథకం లో నిర్మించిన కోవాలని ఏపిఓ పాల్ తెలిపారు. గురు వారం ధురువారం మండలం హాసన్మోహమ్మద్ పల్లి తో పాటు పలు గ్రామాలలో ఫాంపండ్ గుంతల నిర్మాణానికి మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా భావం పరి స్థితుల కారణం గా పలువురి రైతుల బోర్లు నీటి గ్యాప్ ఇస్తున్నా యని, దీంతో పంటలకు సరియైన రీతిలో నీరు అందడం లేద న్నారు. దీంతో నీటి నిల్వ గుంతలు నింపి నిల్వ ఉన్న నీటిని మోటార్ ద్వారా పంటలకు నిండుగా అందివ్వ వచ్చని తెలిపారు. 15 15 సైజ్ కు 2 లక్షల 15 వేలు ఉపాధి ద్వారా చెల్లిస్తామ న్నారు. చేపలు పెంచాలని ఆసక్తి ఉన్నవారు చేపల చెరువు కూడా నిర్మించుకోవాలని అలాగే పండ్ల తోటల పెంపకం ద్వారా ఎలాంటి పెట్టుబడులు లేకుండా ప్రతీ సంవత్సరం ఎక్కువ దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిఏ శశికల, ఎఫ్ఏ మోతిలాల్, రైతులు లక్ష్మణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుపై స్పందించాలి

**ప్రజాపక్షం/టేక్మాల్ :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్ర వారం ధ్రక్రవారం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. వచ్చిన ఫిర్యా దుపై వెంటనే బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక దష్టి సారించా లని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పరంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఎస్పీ వెంట అల్లాదుర్గం సీఐ రేణుక, ఎస్ఐ మురళి, సిబ్బంది ఉన్నారు.

## రైతు రుణమాఫీపై అవగాహన

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** రైతు రుణమాఫీ సంబంధించిన రైతుల నుండి గ్రీవెన్స్ తీసుకుని అర్హులు గల రైతులకు ఆధార్ కార్డుతో లోను వివరాలను చూసి వివరాలు రైతులకు తెలియజేయడం జరి గిందని మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఏవైనా కారణాలతో రుణ మాఫీ రాణిచో వారి నుండి గ్రీవెన్స్ తీసుకోవడం జరిగింది. జూన్ 28 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు గతంలో భీమ నమోదు చేసుకొని రైతులు భీమాకు దరఖాస్తు చేసు కోవాలని, ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా బుకు జిరాక్స్ పత్రాలను దరఖాస్తుకు జతచేసి సమీపంలోని వ్యవ సాయ అధికారులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దర్పస్ తీసు కోవాలని తెలిపారు. భీమా తీసుకున్నా రైతులు ఏమైనా మార్పులు చేర్పులు చేసుకోవడానికి జూలై 30వ తేదీ లోపు చేసుకోవలెను రైతు భీమాకు ఆగస్ట్ 5వ తేదీ లోక దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్ గౌడ్, దివ్యశ్రీ ఏటీఎం గౌతమి, నరేందర్, రైతులు పాల్గొనడం జరిగింది.

## నీటి సరఫరాలో ఇబ్బందులపై వినతి

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధిః** నీటి సరఫరాలో ఇబ్బందులు పరి ష్కారించాలని మిషన్ భగీరథ ఏస్ఈకి సంగారెడ్డి మున్సిపల్ కమీ షన్ కి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలతో పాటు పోతిరెడ్డి పల్లి 11,12 వార్డులతో పాటు సంగారెడ్డి పట్టణం లోని పలు కాలనీలలో గత కొన్ని రోజులుగా ప్రతి రోజు నల్లాలలో మంచి నీరు రావడం లేదని, నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా రని అధికారులు వెంటనే నీటి సరఫరాల ఇబ్బందులు పరిష్కారించి గతంలో సరఫరా చేసి నట్లు సంగారెడ్డి పట్టణంలో గృహాలకు నల్లాల ద్వారా మంచి నీరు సరపరా చేయాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆద్వర్యంలో సంగారెడ్డి జిల్లా మిషన్ భగీరథ(ఎస్ఈ) పర్యవేక్షక ఇంజీనర్ రఘువీర్, సంగారెడ్డి మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ చౌహన్‌లకువినతిపత్రంఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అద్య క్షుడుశ్రీదర్‌మహేంద్ర ప్రదాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మండలం చీకోడు గ్రామానికి చెందిన హజ్జి బాబా అనే దివ్యాంగుడికి కె.ఎన్.ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ట్రై సైకిల్‌ను దుబ్బాక పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేశ్ అందజేశారు. తునికి సురేశ్, రమేశ్‌రెడ్డి తదిత రులు ఉన్నారు.

# తెలంగాణకు అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం చేర్యాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, చెవిటి లింగం, నరేందర్, పూర్మ ఆగం రెడ్డి, అదేపు చంద్రయ్య, మల్లేశం, కిష్టయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, శంకర్, కృష్ణ, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వర్షాకాలంలో ప్రజలకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో హరీష్ జైరాజ్ అన్నారు. మండల కేందరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో ఆసుపత్రిలోని మౌళిక సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. వైద్యులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.మాస్ మీడియా అధికారి ప్రభాకర్, మండల వైద్యాధికారి కమలాసన్, సూపర్‌వైజర్లు ఝాన్సిరాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాండరి, వేణుగోపాల్‌రెడ్డి, యాదలక్ష్మి ,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# కుక్కలబెడద నివారణ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని అన్ని వార్డులలో కుక్కల బెడద నివారణకు కుక్కలను అన్ని వార్డులలో వాటిని ఏబీసీ సెంటర్‌కు తరలించి యానిమల్ బర్త్ సెంటర్‌కు తరలించి చికిత్స చేసిన అనంతరం ఏ వార్డులలో తీసుకొచ్చిన కుక్కలను అదే వార్డులలో వదిలిపెట్టడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ వర్షాకాలం దృష్ట్యా దోమల మందు, శానిటేషన్ సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ మల్లిగారి మధు, మేనేజర్ జి రాములు, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి, బింగి నరసింహులు, లకన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్ ఆద్వర్యంలో పీఎం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నిధులు కెటాయించకపోవడం దారుణమన్నారు. ఇతర రాష్ట్రాలకు నిధులు కెటాయించి తెలంగాణకు కెటాయించకపోవడం కుట్రపూరితమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎన్ఎస్‌యూఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు దేశగాని హరిగోపాల్,దూదిమెట్ల యాకేష్, మండల ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి అంజయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌బత్తుల వెంకన్న, గ్రామ పార్టీ అద్యక్షులు వెంకన్న, సీనియర్ నాయకులు దేశగాని నాగరాజు, విక్రం గౌడ్, నాయిని కనుకయ్య, సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్, ఎసిపి కార్యాలయాల్లో కెమెరాలు కరువు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట ఏసిపి కార్యాలయంలో సిసి కెమెరాలు లేకపోవటం విచారకరమని,. సూప్రింకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ప్రతి పోలీస్‌స్టేషన్, ఏసిపి కార్యాలయాల్లో 11 కెమెరాలు ఉండాలని. తాను ఇప్పుడు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసిపి చెప్పటం శోచనీయమని కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్స్ ఫస్టు ఫౌండేషన్ చైర్మన్ చక్రదర్‌గౌడ్ అన్నారు. ఓ కేసు విషయంలో సమాచార హక్కు చట్టం ద్వార ఏసిపి, వన్‌టౌన్, రూరల్, పోలీస్‌స్టేషన్‌లో ని పరిధిలోని వెయ్యి మీటర్ల వరకు సిసి పుటెజీ కోసం దరఖాస్తు చేసుకుంటే సిసి పుటేజీ ఇవ్వటం సాధ్యం కాదని సమాచారం ఇవ్వటం సరైన పద్దతి కాదన్నారు. సిద్దిపేట ఫార్మర్స్ ఫస్టు పౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏసిపి కార్యాలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు దశలో ఉన్నాయని, పోలీస్‌స్టేషన్ పరిధిలో సిసి పుటేజీ ఇవ్వటం సాధ్యం కాదని సమాధానం చెప్పటం ఏసిపి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సూప్రింకోర్టు గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై సిఎం రేవంత్‌రెడ్డి, డిజిపి దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదే విధంగా హైకోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో దుండగులు చోరబడి దాడులకు పాల్పడితే ఏవరు బాధ్యత వహిస్తారో ఏసిపి సమాధానం చెప్పాలన్నారు.

# పాఠశాలల్లో తాగునీటి కొరత తీరుస్తాం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో రూ.4లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నాడన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.తహశిల్దార్‌శ్రీనివాస్, ఎంపీడీవో ఎ రాములు, పాఠశాలప్రిన్సిపల్ స్వరూప, ఆర్‌డబ్ల్యూస్ డీఈ సంధ్య, ఏఈ ప్రశాంతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు గంగు కృష్ణమూర్తి, ఎ రాఘవరావు, సోమేశ్వర్, జలగం కుమార్ ఉన్నారు.

# మునిసిపల్ అసమ్మతి నేతల సమావేశం



**ప్రజాపక్షం/ మరిపెడ:** మరిపెడ మున్సిపల్ చైర్మన్ గుగులోత్ సింధూరకుమారిపై స్వంత పార్టీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు తిరుగుబాటు చేసి అవిశ్వాసం ప్రకటించిన కౌన్సిలర్లు వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డితో శుక్రవారం సమావేశమైయ్యా రు. మున్సిపల్ కేంద్రంలో 15 వార్డు కౌన్సిలర్లు ఉండగా చైర్మన్ సింధూర మినహా మరో కౌన్సిలర్ సమావేశానికి హాజరుకాలేదు. 13 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ అసమ్మతిని వినిపించేందుకు జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. అధికారుల సహకారంతో మరో పక్షం రోజుల్లో నూతన చైర్మన్‌ను ఎన్నుకుంటామని కౌన్సిలర్లు తెలిపారు. ఇదిలా ఉండగా పురపాలికలో అభివృద్ధి మాటున అంతులేని అవినీతి జరిగిందని, ప్రజాస్వామ్య బద్ధంగా కౌన్సిలర్ల సముచితమైన గౌరవం ఇవ్వకుండా మనోవేదనకు గురి చేసినట్లు కౌన్సిలర్లు చైర్మన్ సింధూర తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస పారిశుధ్య పనులు సైతం తాము సిఫారసు చేసి చేయించలేకపోయామని వారు విచారం వ్యక్తం చేశారు. అవినీతి తారాస్థాయికి చేరిన నేపథ్యంలో ఏర్పడిన వర్గ విభేదాల నేపథ్యంలో అసమ్మతి ప్రకటించినట్లు కౌన్సిలర్లు పెర్కొంటున్నారు. సమావేశంలో కౌన్సిలర్లు మాచర్ల స్రవంతి, కిషన్ నాయక్, ఎడెల్లి పరుశురాములు, హధీరాం, కౌసల్య, బయ్య బిక్షం, ఉర్లుగొండ శ్రీను పాల్గొన్నారు.

# కాకతీయ హైస్కూల్లో కార్గిల్ విజయ్ దివస్



**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కార్గిల్ విజయ్ దివాస్ ను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కాకతీయ ప్రైవేట్ హైస్కూల్లో శుక్రవారం పాఠశాల డైరెక్టర్ ఎండి ఆఫీస్ మాట్లాడుతూ జూలై 26వ తేదీని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివాసుగా జరుపుతారనీ 1999 జూలై 26వ తేదీన పాకిస్తాన్ దేశంతో జరిగిన యుద్ధంలో ఇదే రోజు కార్గిల్ అనే ప్రదేశంలో భారత సైనికులు పాకిస్తాన్ పై విజయం సాధించి ఆ యుద్ధంలో మన దేశ సైనికులు 527 మంది వీరమరణం పొందినారని, ఆ విజయానికి జూలై 26 కు 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దేశము మొత్తం మీద విజయ్ దివాసు ను జరుపుకుంటారని, అందులో బాగంగానే పాఠశాలలో కూడా జరుపుకుంటున్నమన్నారు. ఉపాధ్యాయులు గుండా రమేష్, కుమార స్వామి, సంపత్, కుమార్, మూగల రేణుక, రమాదేవి, విజేత, భాను,అనూష, అస్ఫియా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి గుంతలు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ప్రధాన రహదారి మృత్యు రహదారిగా మారుతోంది. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఐన ఈ రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు తేలి ప్రయాణికులకు నిత్యం నరకం చూపిస్తోంది. ఇప్పటికే ఈ రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఐనప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బొబ్బిలి సంస్థానం వీరుల చరిత్ర చిరస్మరణీయం

**ప్రజాపక్షం/మంగపేట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లా బొబ్బిలి సంస్థానం వీరుల చరిత్ర చిరస్మరణీయమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డిఅన్నారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా శుక్రవారంవిజయనగరం జిల్లా బొబ్బిలి కోటను ఆయన సందర్శించారు.సాంబశివరెడ్డి మాట్లాడుతూ బొబ్బిలి వెలమరాజుల వీరత్వం చరిత్రలో చెరిగిపోనిదని బొబ్బిలి కోట నేటి తరానికి స్ఫూర్తిదాయక చిహ్నమని అన్నారు. యుద్ధ వీరుడు తాండ్ర పాపారాయుడు విజయ గాథ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బొబ్బిలి చరిత్రను నేటి తరానికి అందించేలా విశేష కృషి చేస్తున్న ప్రస్తుత బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన సేవలు అభినందనీయమన్నారు. సాంబశివరెడ్డికి బొబ్బిలి వంశస్థులు బొబ్బిలి కోట చరిత్ర ను వివరించారు. అనంతరం సాంబశివరెడ్డి బొబ్బిలి రాజుల ఫోటో ఎగ్జిబిషన్ ని తిలకించారు. బొబ్బిలి రాజులు యుద్ధంలో వినియోగించిన ఆయుధాలను పరిశీలించారు. బొబ్బిలి సంస్థానం పరిపాలన తీరును వారి పాలనలో అనుసరించిన పరిపాలన విధానాలు అమలు చేసిన సంస్కరణలు యుద్ధంలో ప్రదర్శించిన వీర గాధలను సాంబశివరెడ్డి, బృందానికి బొబ్బిలి సంస్థాన అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరెడ్డి, వెంట విత్తన సంస్థల ప్రతినిధులు జగన్మోహన్ రావు, సంపత్ రావు, సిసి పసుపులేటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు పలు అంశాలపై శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ రుణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కోసమే షీ టీంలు ఉన్నాయని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవేర్నెస్ తో పాటు జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు, మహిళల భద్రత రక్షణ, 100డైల్, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలపై విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థులకు సూచించారు. ఎస్ఐ అరుణ, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పోస్టుల భర్తీ కోసం వినతి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:**మండలంలోని తమ్మడపల్లి జిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులను భర్తీ చేయించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను పీఈటీ పోస్టును పీడీ అప్‌గ్రేడ్ చేసి భర్తీ చేయలేదని, మ్యాథ్స్ టీచర్‌ను నియమించాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే ఉపాధ్యాయులను భర్తీ చేయాలని అదనపు కలెక్టర్‌కు వివరించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారానికి స్పందించిన కడియంకు విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. గుండెబోయిన సతీష్, చిలువేరు నగేష్, కొంతం యాదగిరి, పులిగిల్ల నాగరాజు, గాదె ఉపేందర్, నాయిని రామస్వామి, శాగ రాజు, వేల్పుల రాములు, ఎండీ మహీమూద్‌లున్నారు.

## మొన్న కేంద్రం, నిన్న రాష్ట్రం ప్రజా సంక్షేమానికి తెడ్డు..

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌: మొన్న దేశంలో ప్రధాని మోడి నేతృత్వంలో ఎన్‌డిఎ సర్కార్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా చూపిస్తే,నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో గాడిద గుడ్డు చూపించారని,మొత్తానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల సంక్షేమానికి తెడ్డు చూపించారని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మెరుగు మహేశ్ ఆవేధన వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 6 గ్యారంటీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్,6 గ్యారంటీలకు గ్యారంటీలకు బడ్జెట్‌లో వారంటీ ఇవ్వలేదని,ఆరు గ్యారంటీలలో మొదటిదైన మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు డబ్బులు ఇస్తామన్న హామీకి ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కేటాయించలేదని తెలిపారు. ఇందిరమ్మ పథకం,చేయూత పథకాలకు నామమాత్రంగా నిధులు కేటాయించారని,యువ వికాసాన్ని విస్మరించారని,విజన్‌లేని బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని,అంకెలు తప్ప ఆశయం లేదని,రాష్ట్ర ప్రగతి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి,మాజీ మార్కెట్ డైరెక్టర్ దరిపల్లి శ్రీనివాస్,బిఆర్‌ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగానికి పెద్దపీట




ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : రాష్ట్ర బడ్జెట్‌లో 25శాతం వ్యవసాయరంగానికి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించిందని కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల ఆత్మశాంతించాలని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ దన్నారు. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన కాంగ్రెస్‌రైతులమదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టగానే సేషన్ మొత్తం ఉండకుండ బయటకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బడ్జెట్‌పై కాని, కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతిక అర్హతలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి నిధులు కూడ కేటాయించకపోవటం దారుణమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అన్ని వర్గాలకు న్యాయం

## అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇండ్లు

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని 5 మండలాలలో మంజూరైన 1145 ఇండ్లలో 615 టెండర్ దశలో ఉన్నాయని, పూర్తయిన ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి దామోదర్, టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ నరేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

ప్రజాపక్షం/శివ్వంపేట : ఎలాంటి షరతులు లేకుండా పంటపెట్టుబడి కోసం బ్యాంకుల నుండి ఋణం తీసుకున్న ప్రతి రైతుకు కూడ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, తాజామాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తున్నామని గొప్పలు చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో ఎన్నో కొర్రిలు పెడుతుందని ఎద్దేవా చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతుబంధు విడుదల కోసం సమకూర్చిన 7 వేల కోట్ల రూపాయలనే మొదటి విడత రుణమాఫీకి వాడుకుని, ప్రభుత్వం ద్వారా పంట పెట్టుబడికి రైతులకిచ్చే రైతుబంధు డబ్బులను ఎగొట్టిందని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ కోసం 32 లక్షల కోట్ల రూపాయలు విడుదల చేశామని గొప్పలు చెపుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేవలం 14 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి, చెప్పేదొకటి, చేసేది మరొకటిలా ఉందని వాక్యానించారు. ప్రభుత్వానికి రుణమాఫీపై చిత్తశుద్ధి ఉంటే గణంకాలతో సహా అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటి విడతగా లక్ష రూపాయలు రుణమాఫీలో పేర్లు వచ్చిన రైతులు బ్యాంకులకు వెళ్తే వడ్డీ కడితేనే మీకు రుణమాఫీ వర్తిస్తుందని తిప్పి పంపుతున్నారని ఆయన విమర్శించారు. అందుకు ఉదాహరణగా శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామానికి చెందిన ములుగు లక్ష్మీ వెల్దుర్తి కెనరా బ్యాంకులో క్రాప్ లోన్ 53 వేల రూపాయలకు 13 వేల రూపాయలు వడ్డీ కడితేనే మాఫీ వర్తిస్తుందని తెలుపగ చేసేదేమి లేక లక్ష్మీ 13 వేల రూపాయలను చెల్లిందన్నారు. ఇదే మండలంలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన జగజీవన్ రెడ్డి దొంతి ఆంధ్రా బ్యాంకులో 39 వేల క్రాప్ లోన్ ఉండగా రుణమాఫీ కావాలంటే 9 వేల రూపాయల వడ్డీ కట్టాలని బ్యాంకు అధికారులు సూచించారాని ఆయన ఉదహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ప్రేమంటే రైతుల నుండి ఒక్క రూపాయి వడ్డీ తీసుకోకుండానే 2 లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనాథ చిన్నారులకు ఆధార్ నమోదు



ప్రజాపక్షం/ శివ్వంపేట :మండలంలోని మగ్దుంపూర్ గ్రామ శివారులోని బేతని సంరక్షణాలయంలో ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆధార్ సేవల ఇబ్బందులను శుక్రవారం మాదాపూర్ హైదరాబాద్ పర్మినెంట్ ఆధార్ సెంటర్ సౌజన్యంతో తొలగింపజేశారు. బేతని సంరక్షణాలయంలో ఆశ్రయం పొందుతున్న 32 మంది చిన్నారులకు ఆధార్ కార్డు లేని విషయం తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీఓ నాగేశ్వర్ దృష్టికి ఆశ్రమ నిర్వాహకులు సాజి వర్గీస్ తీసుకెళ్లగా వెంటనే స్పందించిన అధికారులు విషయాన్ని జిల్లా ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. ఇదే విషయమై జిల్లా ఉన్నతాధికారుల సూచనలు, తహసీల్దార్, ఎంపీడీఓ ఆదేశాలతో శుక్రవారం మాదాపూర్ ఆధార్ సెంటర్ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ ప్రవీణ్ సమక్షంలో 32 మంది అనాథ చిన్నారులకు ఆధార్ కార్డు సౌకర్యం కలగజేశారు. ఆశ్రమ నిర్వాహకులు సాజి వర్గీస్ మాట్లాడుతూ సేవాశ్రమంలో ఉన్న చిన్నారులకు ఆధార్ కార్డు సౌకర్యం కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: వ్యవసాయమే జీవనోపాధిగా ఉన్నట్టి రైతు కుటుంబంలో రైతు మరణించినటతే అతడు/ఆమె కుటుంబ సభ్యులు తమ దైనందిన అవసరాలకు ఆర్థిక సమస్యల్లో చిక్కుకొని పోకుండా ఆర్థిక సుస్థిరతను కలిపించుటకు కొరకు ప్రతిష్ఠాత్మకంగా రైతు భీమా పథకాన్ని 2018–19 లో ప్రవేశ పెట్టారు. దీనిలో రైతుల తరుపున ప్రీమియం రుసుము ప్రభుత్వమే ఎల్ ఐసి చెల్లిస్తుంది. ఏదైన కారణం తో రైతు భీమాలో నమోదు చేసుకున్న రైతు మరణించినట్లయితే ప్రభుత్వం ఎల్ఐసివారిద్వారా 5లక్షలు నామినీ అందించడం జరుగుతుంది. 2018 నుండి ఇప్పటివరకు సంగారెడ్డి జిల్లాలో రైతు భీమా నమోదు చేసుకొని మరణించిన 8080 రైతు కుటుంబాలకు మొత్తం రూపాయలు 404 కోట్లు ఒక్కొ రైతు కుటుంబానికి 5 లక్షలు చొప్పున చెల్లించినట్లు జరిగింది. రైతులు ఎవరైతే ఇప్పటికి రైతు భీమా పథకంలో మీ పేరు నమోదు చేసుకోలేదో వారు ఈ సంవత్సరము అమలు కాబోయే రైతు భీమా పథకంలో నమోదు చేసుకోవాలి. రైతు భీమా కొరకు కొత్తగా పట్టా పాస్ బుక్‌లు వచ్చిన వారు ఇప్పటి వరకు రైతు భీమా చేసుకొని వారు 18–59 సంవత్సరాల వయస్సుగల రైతులు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కె. అంబికా సోని తెలిపారు. వయస్సు, ఆగస్టు 5వ తేదీ లోగా రైతు భీమాకి దరఖాస్తు చేసుకోగలరు.

## పోర్టల్ సేవలు వినియోగించుకోవాలి

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: సిఇఐఆర్ పోర్టల్ సేవలు వినియోగించుకోవాలని, సెల్‌ఫోన్ పొగొట్టుకున్న లేదా దొంగిలించబడిన పోర్టల్ నందు నమోదు చేయాలని సెల్ పోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడమైనదనిజిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎంతో ఇష్టంగా డబ్బులు వ్యచ్చించి కొన్న విలువైన మొబైల్ పోన్ల దొంగతనాల వలన విసిగిపోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజానికానికి విముక్తి కల్పించడానికై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ గత సంవత్సరం ఏప్రిల్ నెలలో అందుబాటులోకి తీసుకు వచ్చిన పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మొబైల్ పోన్ల రికవరి కోసం జిల్లాలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1108 పోన్ లను రికవరీచేసి బాధితులకు అందించడం జరగిందని తెలిపారు. ఎవరైన మొబైల్ పోగొటుకున్న ,దొంగలించబడిన వెంటనే CEIR పోర్టల్ ( https//www ceir.govin) నందు బ్లాక్ చేసి సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైన సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్‌లను కొనుగోలు చేసినట్లయితే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పని సరిగా కలిగిఉండాలని సూచించారు. ఎవరైన దొంగ పోన్లను కొనుగోలు చేసినట్లైతే క్రిమినల్ చర్యలు తీసుకోబడునని తెలిపారు. అందరూ సహకరించాలన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/కొండాపూర్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నాడు సంగారెడ్డి లోని డిప్యూటీ కమీషనర్ ఆప్ లేబర్ కార్యాలయము నందు జూనియర్ అసిస్టెంటు హనుమంతరావు కు వినితి పత్రం అందించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి అనుబంధం జిల్లా అధ్యక్షులు వెంకట రాజం ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాదులు పాల్గొని మాట్లాడారు.

## సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి

ప్రజాపక్షం/చిట్యాల: వర్షాకాలం వచ్చిందంటే చాలు చిట్యాల మండల కేంద్రంలో రోడ్డుకిరువైపులా నీరు నిలువ ఉండడం వలన వ్యాపారస్తులకు ఇబ్బందికరంగా మారిందని వెంటనే సైడ్ డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రాజేందర్ మాట్లాడుతు అంబేద్కర్ సెంటర్ లో రోడ్డుకు ఇరు ప్రక్కల సైడ్ డ్రైనేజీ లేక వర్షం పడితే చాలు రోడ్డ పైనే నీటి నిల్వతో వ్యాపారస్తులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతుందని,పలు రకాల వ్యాపారస్తులకు దోమలు, ఈగలు వాలి దుర్వాసన వస్తుందన్నారు. దీంతో డెంగు మలేరియా లాంటి వ్యాధులు వచ్చే ప్రమాద ఉందన్నారు. వర్షపు నీరు రోడ్లకు ఇరువైపులా నిలవడం మూలంగా వ్యాపారస్తులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చొరువ తీసుకొని వెంటనే రోడ్డు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో బేస్త లక్ష్మవ్వ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి రూ. 5వేల సొంత డబ్బులను గ్రామస్థుల ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంకర్ల శ్రీధర్, బొల్లారం బాను, గుండు వేణు, గోపాల్, ముత్యాలు, కాలంటి నాగరాజు, పెద్దపల్లి ప్రశాంత్, నగేశ్, రాజు, సత్యనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త పీర్ల సవారీ

ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో శుక్రవారం కొత్త పీర్ల సవారి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. ఈ ఉత్సవాలకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శివకుమార్, పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ నాయకులు హబీబ్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీడ్‌బాల్స్‌తో మొక్కల పెంపకం

ప్రజాపక్షం/సదాశివపేట : శుక్రవారం సదాశివపేటలోని నంది గ్రామ సమీపంలో 65వ జాతీయ రహదారిపై నంది కంది ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్‌కుమార్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు సహకారంతో సీడ్ బాల్స్ వేసి మొక్కల పెంపకానికి కృషి చేస్తున్నట్లు విశ్రాంతి మండల విద్యాధికారి డి. అంజయ్య తెలిపారు. బాల్స్ వేసి నట్టయితే అవి వర్షాలు పడిన వెంటనే మొలకెత్తి వృక్షాలు తయారై ప్రకృతికి ,పర్యావరణం రక్షించడానికి ఉపయోగపడుతాయని ఆయన తెలిపారు. నందికంది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినయ్‌కుమార్, విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య, ఉపాధ్యాయులు సీఆర్పీలు రాజేశ్వర్ ,నాగరత్నం రూప్సీ పాల్గొన్నారు.

## సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రజాపక్షం/ కొండాపూర్ :ఎరువులు ,మందులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్మేన్ తూర్పు నిర్మలరెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మేన్ రాంచందర్ రాథోడ్ ,వైస్ చైర్మేన్ అశోక్‌రెడ్డి డైరెక్టర్లతో మార్కెటింగ్‌శాఖ డిఎంఒ ఛాయదేవి ప్రమాణ స్వీకారం చేయించారు.